క్లుప్తంగా

నేడు గణపతి ప్రతిమల పంపిణీ

ప్రొద్దుటూరు : స్థానిక వైఎంఆర్ కాలనీలోని అరబిందో ఇంటిగ్రల్ పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు శ్రీగణపతి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు సంఘం సభ్యులు, కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి, మాచిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి, పాలగిరి రామకృష్ణారెడ్డి, గజ్జల వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. కావాల్సిన భక్తులు తీసుకెళ్లాలని వారు పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

బద్వేలు అర్బన్ : మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అర్బన్ సీఐ ఎం.రాజగోపాల్ తెలిపారు. డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రూపొందించిన మట్టి వినాయకుడిని ప్రతిష్టిద్దాం – పర్యావరణాన్ని కాపాడదాం పోస్టర్లను గురువారం స్థానిక అర్బన్ స్టేషన్‌లో ఆయన విడుదల చేసి మాట్లాడారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్‌ఆఫ్ పారిస్ విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించడం ఉత్తమమన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్‌ఐ సత్యనారాయణ, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోకి చెరువు నీరు



బద్వేలు రోడ్డులో ప్రవహిస్తున్న చెరువు నీరు

మైదుకూరు : మైదుకూరు పట్టణంలోకి సమీపంలోని ఎర్రచెరువు నీరు ప్రవేశించింది. ఇటీవల తెలుగుగంగ రిజర్వాయర్ నుంచి ఎర్ర చెరువుకు నీటిని వదిలారు. కొద్ది రోజులుగా చెరువులోకి చేరుకుంటున్న నీరు గురువారం నాటికి చెరువు నిండటంతో అలుగు ద్వారా మైదుకూరు పట్టణంలోని ప్రవహిస్తోంది. అలుగు వంక ఆక్రమణలకు గురి కావడం, పూడికతో నిండి ఉండటంతో ఈ దురవస్థ ఏర్పడింది. తెలుగుగంగ నీటితో చెరువు నిండినప్పుడల్లా పట్టణ వాసులకు ఇదే పరిస్థితి ఎదురవుతోంది. స్థానిక మార్కెట్ కూడలి, బద్వేలు రోడ్డులో చెరువు నీరు పారుతుండటంతో వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా ఉంది. అలుగు వంక ఆక్రమణల తొలగింపుపై అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మైదుకూరు ఎంపీడీఓగా లక్ష్మీదేవి



మైదుకూరు : మైదుకూరు ఎంపీడీఓగా లక్ష్మీదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా ఉన్న ఏవీ రమణారెడ్డి వీరపునాయునిపల్లె మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కార్యాలయంలో పరిపాలన అధికారిగా పని చేస్తున్న లక్ష్మీదేవిని ఎంపీడీఓ(ఎఫ్‌ఏసీ)గా నియమించారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



బద్వేలు అర్బన్ : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తెలిపారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాలకు చెందిన అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్, కళాశాల కరస్పాండెంట్ రాచపూడివెంకటసాయికృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు సుందర్‌రామిరెడ్డి, పుత్తాశ్రీరాములు, సుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కేశవరెడ్డి, రమేష్‌బాబు, కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

■ పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత షేక్‌మహబూబ్‌సాహెబ్‌ను సన్మానించారు. సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి కె.బ్రహ్మయ్య, అసోసియేట్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు జీ.వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకలో ప్రధానోపాధ్యాయులు టి.పెంచలయ్య, స్టాఫ్ సెక్రటరీ ఎం.విజయకుమార్ పాల్గొన్నారు. రత్నం ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఆర్ట్‌ఆఫ్ లివింగ్ యోగా గురువు బి.ఎస్.నారాయణరెడ్డిని పాఠశాల కరస్పాండెంట్ టి.రత్నం సన్మానించారు. మహనీయుల ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో సృజన్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో పలువురు విశ్రాంత ఉపాధ్యాయులను, అవార్డు గ్రహీతలను సన్మానించారు. అలాగే పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : స్థానిక ఎస్‌బీఐ కోర్టు బ్రాంచ్‌లో గురువారం ఎస్‌బీఐ, ఏపీ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారిని సత్కరించారు. ఎస్‌బీఐ కోర్టు బ్రాంచ్ మేనేజర్ అశోక్, ఏపీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర అదనపు కార్యదర్శి వెంకటజనార్ధన్‌రెడ్డి, ధర్మాకర్ భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు బాలజోజప్ప, జహీర్ అబ్బాస్, చాంద్‌బాషా, అల్లాబకాష్, పరమేశ్వర్, చంద్రశేఖర్, హరిప్రసాద్‌రెడ్డి, కిశోర్, అరిగెల భాస్కర్, సుధాకర్‌రెడ్డి, షాబుద్దీన్, వీరభద్రుడు, లత, బ్యాంకు సిబ్బంది శ్రీకాంత్, మహేష్, సాగర్, శివప్రసాద్, నజ్మా, సమంత, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

■ మండలంలోని వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో గెలుపొందిన అధ్యాపకులకు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి బహుమతులు అందించారు. అనంతరం ఆయనను అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ జి.హుస్సేన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్దేశ్వరరావు, అన్ని విభాగాల అధిపతులు, ఏఓ, విద్యార్థులు పాల్గొన్నారు.

■ ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, ఎంబీఏ హెచ్‌ఓడీ షబానాబీలకు నగదు పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

■ ఐకాన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గౌసల్ ఆజం, కరస్పాండెంట్ ఇలియాస్, సుహెల్, మహ్మద్ షేక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌సీపీఈ కళాశాలలో..

ప్రొద్దుటూరు కల్చరల్ : మండల పరిధిలోని ఆర్‌సీపీఈ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ రవిశంకర్, అధ్యాపకులకు విద్యార్థులు పూలమాల వేసి సత్కరించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి నరసింహ, అధ్యాపకులు పాల్గొన్నారు.

■ రాణితిరుమలదేవి డిగ్రీ కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ చంద్రశేఖరరెడ్డి, కరస్పాండెంట్ తరుణేందు శేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాశినాయన : మండలంలోని ఆకులనారాయణపల్లె ఎంపీపీ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు సుబ్రమణ్యం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రమణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

కలసపాడులో..

కలసపాడు : కలసపాడులో ఎస్.కె.విద్యాసంస్థల ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన అధ్యాపకులకు ఎస్.కె.విద్యాసంస్థలకు చెందిన షేక్‌ఖాద్రీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్.కె.విద్యాసంస్థల హైస్కూల్ విభాగ ప్రధానోపాధ్యాయులు షేక్ బాషు, కళాశాల విభాగ ప్రిన్సిపల్ వి.శ్రీనివాసులు, ఏఓపీ వెంకటరెడ్డి, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

పోరుమామిళ్ల : స్థానిక ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏపీటీఎఫ్ నాయకులు భాస్కర్‌రెడ్డి, రామభూపాల్‌రెడ్డి, నారాయణ, సురేంద్రనాథ్‌రెడ్డి, సత్తార్, శ్రీనివాసులరెడ్డి, కృష్ణారెడ్డి, అన్వర్‌బాషా, గురివిరెడ్డి, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

ఖాజీపేటలో..

ఖాజీపేట : ఖాజీపేటలోని భీరం శ్రీధర్‌రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కరస్పాండెంట్ భీరం సుబ్బారెడ్డిని ఉపాధ్యాయులు, సిబ్బంది సత్కరించారు. ఖాజీపేటలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. అనంతరం గురువులకు బహుమతులు ప్రదానం చేశారు.



ప్రొద్దుటూరు : మాజీ ఎంపీపీ రాఘవరెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు



ప్రొద్దుటూరు కల్చరల్ : ఆర్‌సీపీఈ కళాశాలలో..



పోరుమామిళ్ల : ఏపీటీఎఫ్ కార్యాలయంలో..



ఖాజీపేట : భీరం శ్రీధర్‌రెడ్డి స్కూల్‌లో..



ప్రొద్దుటూరు : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్, సిబ్బంది



కాశినాయన : ఆకులనారాయణపల్లె ఎంపీపీ పాఠశాలలో..



కలసపాడులో ఎస్.కె.విద్యాసంస్థల ఆధ్వర్యంలో..

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



మైదుకూరు : గర్భిణులకు ఆకుకూరలు, కూరగాయలు అందిస్తున్న ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి



ప్రొద్దుటూరు : పోషకాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మైదుకూరు : గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మహిళ, శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం మైదుకూరు సెక్టార్‌లోని గాంధీనగర్, జీవీ సత్రం సెక్టార్‌లోని జీవీ సత్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జీవీ సత్రంలోని సాక్ష్యం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలకు పోష వాటిక (కిచెన్‌గార్డెన్)లో పండించిన ఆకుకూరలు, కూరగాయలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైదుకూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ శ్రీదేవి, సూపర్‌వైజర్లు వరలక్ష్మి, ప్రశాంతి, శ్రీదేవి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

చాపాడు : మండల పరిధిలోని సీతారామాపురం, సోమాపురం గ్రామాలలో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ సావిత్రమ్మ, సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మీ, సుబ్బరత్నమ్మ, అంగన్వాడీ వర్కర్లు లక్ష్మీదేవి, రాధా, అంజనమ్మ, అరుణ, భారతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

ప్రొద్దుటూరు : అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాహారాన్ని గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ రూరల్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ ఈశ్వరి తెలిపారు. శంకరాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారంపై అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ వరప్రసాద్, సీహెచ్‌ఓ అంజలి, ఏఎన్‌ఎం సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు గీతలక్ష్మి, రాజ్యలక్ష్మి, మహాలక్ష్మి, హజరాబీ, ఆయా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

■ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని దేవాంగపేట సెక్టార్‌కు సంబంధించి 1,2,3,4 అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కల్పన, విజయలక్ష్మి, శ్రీదేవి, శోభ, మహేశ్వరి పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



చాపాడు : కుందూ నదిని పరిశీలిస్తున్న డీఎస్పీ

చాపాడు : వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని సీతారామాపురం వద్ద కుందూనదిని ఆయన గురువారం మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్‌తో కలిసి పరిశీలించారు. మండల పరిధిలోని సీతారామాపురం, అన్నవరం గ్రామాల వద్ద గల కుందూనది వంతెన వద్ద వినాయక విగ్రహాలను నిమజ్జన చేసేందుకు వందలాది మంది తరలివస్తారన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ చిన్న పెద్దయ్య, తహసీల్దారు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బ్రహ్మంసాగర్‌ను డీఎస్పీ పి.రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ దామోదర్‌రెడ్డి, రూరల్ సీఐ శివశంకర్, ఎస్‌ఐ చంద్రశేఖర్, విద్యుత్ ఏఈలు పరిశీలించారు.

బద్వేలు అర్బన్ : వినాయక చవితిని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అర్బన్ సీఐ ఎం.రాజగోపాల్ తెలిపారు. స్థానిక అర్బన్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో అర్బన్ ఎస్‌ఐలు ఎం.సత్యనారాయణ, జె.రవికుమార్, ఏఎస్‌ఐ సి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రొద్దుటూరు : ఐసీడీఎస్ ప్రొద్దుటూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయా ప్రాజెక్టుల సీడీపీఓలు హైమావతి, అరుణకుమారి వేర్వేరు ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈనెల 17వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, 28న కడప ప్రాజెక్టు కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయని వారు పేర్కొన్నారు. అర్బన్ ప్రాజెక్టుకు సంబంధించి సుబ్బిరెడ్డి కొట్టాల అంగన్‌వాడీ కేంద్రం–1లో కార్యకర్త, గోకుల్ నగర్–2, ఆంధ్రకేసరి రోడ్డు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. రూరల్ ప్రాజెక్టుకు సంబంధించి రాజుపాళెం మండల పరిధిలోని గాదెగూడూరు, వెలవలి, పగిడాల 2, ప్రొద్దుటూరు మండలంలోని అమృతానగర్–5, కామనూరు, ఆచార్లకాలనీ, చౌడూరు–1, తాళ్ళమాపురం–1, సంగనూరుపల్లె, ఈశ్వర్‌రెడ్డినగర్–2, దొరసానిపల్లె అంగన్‌వాడీ కేంద్రం–2లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఆయా పోస్టుకు 7వ తరగతి, కార్యకర్త పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.

చాపాడు : చాపాడు, బ్రహ్మంగారిమఠం మండలాల్లో ఒక అంగన్వాడీ వర్కర్, రెండు చోట్ల ఆయా పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ సావిత్రమ్మ తెలిపారు. చాపాడు మండలంలోని నరహరిపురం అంగన్వాడీ కేంద్రంలో వర్కర్(ఎస్సీ), వెదురూరులో హెల్పర్(బీసీ–ఏ), బ్రహ్మంగారిమఠం మండలంలోని నరసన్నపల్లె దళితవాడలోని అంగన్వాడీ కేంద్రంలో హెల్పర్(వీహెచ్) పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.


బద్వేలు అర్బన్ : బద్వేలు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని బద్వేలు మున్సిపాలిటీ, బద్వేలు రూరల్, గోపవరం, అట్లూరు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని అట్లూరు మండలం కోనరాజుపల్లె అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు, బద్వేలు మున్సిపాలిటీలోని రూపరాంపేట, దర్గావీధి, లక్ష్మీపాలెం, గోపవరం మండలం రాచాయపేట, బద్వేలు రూరల్‌లోని పుట్టాయపల్లె బీసీకాలనీ, బాలాయపల్లె, అట్లూరు–1 అంగన్వాడీ కేంద్రాల్లోని అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నామని పేర్కొన్నారు.

కాశినాయన : మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, అంగన్వాడీ సహాయకురాలు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీఓ లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అమగంపల్లె అంగన్వాడీ కార్యకర్త పోస్టును బీసీ–ఏ, గొంటువారిపల్లె అంగన్వాడీ సహాయకురాలు పోస్టును ఈడబ్ల్యూఎస్ కేటగిరికి కేటాయించడం జరిగిందన్నారు. దరఖాస్తులను ఈ నెల 17వ తేదీ సాయంత్రంలోపు పోరుమామిళ్ళ సీడీపీఓ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

తమ్ముడు మోసం చేశాడని ఫిర్యాదు

చాపాడు : మండలంలోని చిన్నగురువళూరుకు చెందిన పాలెంపల్లె రమేష్‌రెడ్డి తన తమ్ముడైన పాలెంపల్లె సనత్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి కుటుంబ ఆస్తి, నగదు తీసుకుని తనతో పాటు తన మరో తమ్ముడిని మోసం చేశాడని గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సనత్‌కుమార్‌రెడ్డి 1994–95లో ఉమ్మడి కుటుంబానికి చెందిన రూ.30 లక్షలు తీసుకుని ఫైనాన్స్ వ్యాపారం అంటూ పోగొట్టాడని, ఇదే క్రమంలో ఇదే కాకుండా ఇతరుల వద్ద నుంచి రూ.6 లక్షలు అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఇదే ఏడాది వ్యాపారంలో తీవ్ర నష్టం వచ్చిందని, బాకీదారుల నుంచి వత్తిళ్లు అధికమవుతున్నాయని చెప్పి ఇంట్లో ఉన్న 200 బస్తాల వరి ధాన్యం, ఇతరుల నుంచి ఐదారు లక్షలు తీసుకున్నాడు. ఇదే కాకుండా 2016లో ఉమ్మడి కుటుంబానికి చెందిన 7 ఎకరాలు పైగా మోసం చేసి తనపై రాసుకున్నాడు. ఇలా ఉమ్మడి ఆస్తికి తమకు తన స్వార్థం కోసం డబ్బులు, భూములు పోగేసుకుని.. వాటన్నింటినీ పంచాలని కోరుకుంటే తమపై దాడి చేస్తున్నారని, తన తమ్ముడు చేసిన తప్పుపై కేసు నమోదు చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రమేష్‌రెడ్డి తెలిపారు.

హెల్మెట్ ధరించడం తప్పనిసరి



హెల్మెట్లు అందజేస్తున్న ఆర్డీఓ చంద్రమోహన్

గోపవరం : వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్ పేర్కొన్నారు. గురువారం సెంచరీ పానెల్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థలైన ఎస్‌బీవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. సెంచరీ పానెల్స్ వారు కడప, బద్వేలు పట్టణాల్లో చదువుతున్న దాదాపు 200 మంది విద్యార్థులకు హెల్మెట్లు అందించడం అభినందనీయమని కళాశాల సెక్రటరీ, టీడీపీ యువ నాయకులు రితీష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు ఉదయభాస్కర్‌రాజు, ప్రిన్సిపల్ వెంకటసుబ్బారెడ్డి, బద్వేలు అర్బన్, రూరల్ సీఐలు రాజగోపాల్, నాగభూషణం, ఎస్‌ఐలు సత్యనారాయణ, శ్రీకాంత్, రాజు, సెంచరీ పానెల్స్ పరిశ్రమ ప్రతినిధులు దిలీప్‌సిన్హా, రమేష్‌కుమార్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల చెరువు నుంచి రంగసముద్రం చెరువుకు పోయే పంటకాలువను కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ (ఏఐఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, కార్యదర్శి నాగరాజ్‌లు గురువారం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఖాజీపేట : మహిళలు రక్త హీనతతో బాధపడుతున్నారని, ఆకుకూరలు, కూరగాయలు అధికంగా తీసుకుంటే నివారించవచ్చునని జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు విద్యార్థినులకు సూచించారు. ఖాజీపేటలోని కస్తూరిబా పాఠశాలను ఆయన పరిశీలించారు. వంట గది తోపాటు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి నులిపురుగుల కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులు అందరూ ఆల్బెండాజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్ అధికారి రమేష్, ఏపీ డయాలజిస్ట్ ఖాజీమొహిద్దీన్, ఏఎం వెంకటరెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం పాల్గొన్నారు.

అడ్వాన్స్ టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి



ఐఎస్‌టీఈ మెమెంటోను అందిస్తున్న ఈశ్వరరెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని ఏపీ స్టేట్ ఐఎస్‌టీఈ సెక్రటరీ ప్రొఫెసర్ బి.ఈశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఐఎస్‌టీఈ చాప్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఆర్‌టీ కళాశాలకు చెందిన 202 మంది విద్యార్థులు ఐఎస్‌టీఈలో రిజిస్టర్ చేసుకున్నారన్నారు. దీని ద్వారా ప్రతి విద్యార్థితో ఇంటరాక్ట్ అయి అడ్వాన్స్ ఇంజినీరింగ్ టెక్నాలజీ ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, పేపర్ ప్రజెంటేషన్‌తో పాటు విజ్ఞానాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉందన్నారు. దీని వల్ల ఉద్యోగ అవకాశాలు సులభంగా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పాండురంగన్‌రవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, కో ఆర్డినేటర్ సురేష్‌బాబు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధిక పురుగు మందుల వినియోగం అనర్థం

అట్లూరు : అధిక పురుగు మందుల వినియోగం అనర్థమని బద్వేలు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.నాగరాజు తెలిపారు. చింతలచెరువు రైతుసేవాకేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పొలంబడి కార్యాక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.చంద్రమోహన్‌రెడ్డి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు పవన్‌కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి ఉత్పత్తులనే విక్రయించాలి

మైదుకూరు : ఎరువులు, పురుగు మందుల డీలర్లు అనుమతి ఉన్న ఉత్పత్తులనే విక్రయించాలని మైదుకూరు ఏడీఏ కృష్ణమూర్తి అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రసన్న అధ్యక్షతన ఎరువులు, పురుగు మందుల డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.